# "ఈ తప్పు మీరూ చేస్తున్నారా!"

## విన్నకోట సుశీలాదేవి

"సీతా' మీ మావయ్యగారు వూరు వెళ్ళి నిన్నటికి నెల అయింది కదూ' అంది కామాక్షమ్మ'

సాయంకాలపు ఎండ కొబ్బరి ఆకుల సందుల్లో నుండి ఆమె ముఖం మీద పడి పచ్చని ఆమె ముఖానికి ఎరుపు రంగుని పూస్తోంది'

వరండా మెట్ల మీద కూర్చుని పూలు కడుతున్న సీత అత్తగారి మాటలు విని తలెత్తి చూసింది'

వెళ్ళాక ఒక వుత్తరమైనా రాయలేదు చూశావా? నిష్ఠూరంగా అందావిడ మళ్ళా'

సీతకా మాటలు కొత్తగా విన్పించాయి' ఆ మాటలు అన్నది నిజంగా తన అత్తగారా' కాదా' అన్నట్లు ఆశ్చర్యంగా ఆవిడ వేపు చూడసాగింది'

అత్తగారు రోజూ మధ్యాహ్నం వేళ వరండాలో కూర్చోడానికగల కారణం ఏమిటో సీతకి ఇప్పుడు అర్థమైంది' మామగారి దగ్గర నుండి వుత్తరం వస్తుందేమోనని పోస్టుమెన్ కోసం నిరీక్షణ అన్న మాట

పోనీ' మీరు రాయొచ్చుగా' అంది సీత'

ఆ మాట వినగానే కామాక్షమ్మ ముఖం వెల వెలబోయింది తడబడుతూ నేనూ' అబ్బే' ఏం బాగుంటుంది' అంది'

సీత ఏదో అనబోయింది'

ఇంతలో భర్త రాజారావు లోపలి నుంచి సీతా' అని పిలవడంతో చేస్తున్న పని ఆపి సీత లోపలకు వెళ్ళింది'

కామాక్షమ్మ అలాగే చెక్కిట చేతిని చేర్చి ఆలోచిస్తూ కూర్చుంది'

ఎదురుగా జామ చెట్టుకొమ్మ మీద చిలుకలు రెండు ప్రక్క ప్రక్కన కూర్చుని ముక్కులు పొడుచుకుంటున్నాయి

ఎక్కడి నుండో రెండు ఉడుతలు రెండు ప్రక్కల నుండి హడావుడిగా వచ్చి దగ్గర చేరి క్షణంసేపు పలకరించుకుని తిరిగి చెరో వేపు వెళ్ళిపోయాయి'

వాటిని చూస్తుంటే ఆమెకు భర్త గుర్తుకు వచ్చాడు'

నెల రోజుల క్రితం భర్త పెద్ద కొడుకు వెంట హైద్రాబాద్ వెడుతూ ఏదో చెప్పాలని తన దగ్గరకు వచ్చాడు'

కొడుకు వెంట వెడుతున్నాననే ఆనందం ఆయన ముఖంలో కనబడలేదు' చాలా వాడిపోయి వుంది'

కామాక్షీ' వెడుతున్నా' అతి కష్టం మీద ఆ మాట మాత్రం అని వూరుకున్నారు'

ఆ గొంతులోని బాధకు తను త్రుళ్ళిపడింది'

అదేమిటి' అలా వున్నారు? అంది' ఆయన దానికి సమాధానం చెప్పేలోగానే పెద్ద కొడుకు వచ్చి నాన్నా' రండి త్వరగా రిక్షావాడు గొడవ చేస్తున్నాడు' అంటూ తొందర చేశాడు'

ఆయన తనతో చెప్పాలనుకున్న ఆ మాటేదో చెప్పకుండానే వెళ్ళిపోయారు'

ఆయన వెడుతున్నప్పటి ఆ రూపం ఇంకా తన కళ్ళ ముందు మెదులుతూనే వుంది'

కళ్ళు చెమ్మగిల్లుతున్నాయి' కాళ్ళు తడబడి పోతున్నాయి' జంట వీడిన ఒంటరి పక్షిలా బాదగా- బరువుగా వెళ్ళిపోయారు'

ఆయన వెళ్ళినప్పటి నుండీ తనకేం తోచడం లేదు' మనసులో ఏదో దిగులు ఎడారిలో ఒంటరిగా నిల్చున్నట్లుంది తన పరిస్థితి'

తన మనసులోని బాధ ఎవరికీ చెప్పుకోలేనిది' చెప్పినా నమ్మరు' తనని నవ్వులపాలు చేస్తారు'

ఏం చేయాలి' ఈ దిగులు తీరే దారే లేదా? కామాక్షి చింతించసాగింది'

నానమ్మా' ఇలా చీకట్లో కూర్చున్నావే' అంటూ మనవడు వచ్చాడు'

మనవడి మాటలతో కామాక్షమ్మ ఆలోచనల నుండి బయట పడింది'

నానమ్మా' లోపలకు రా' ఇక్కడ చలిగా వుంది' ఆమె చేతిని పట్టి లాగాడు'

కామాక్షమ్మ లేచి వాడి వెంట లోపలకు నడిచింది'

* * *

ఏవండీ' ఈ మధ్య మీ అమ్మగారిలో చాలా మార్పు వచ్చింది గమనించారా' ఆ రాత్రి సీత భర్తని అడిగింది'

అవును చాలా వుత్సాహంగా వుంటోంది'

మీకు చత్వారం బాగా వచ్చినట్లుంది' ముందు కళ్ళ డాక్టరు దగ్గరకు వెళ్ళి పరీక్ష చేయించుకోండి అంది చిరుహాసంతో'

నాకేం' బాగానే వున్నాగా

మీకు కాదు' మీ కళ్ళకు బాగా లేదు' లేకపోతే ఏమిటండీ' ఆవిడ పుట్టెడు దిగులుతో రోజు రోజుకీ శుష్కించిపోతున్నారు' అంది

పడుకున్న వాడల్లా ఆ మాటతో లేచి కూర్చున్నాడు రాజారావు'

అమ్మ దిగులుగా వుందా' అదేంటా [illegible] సీతా'

కాదు స్వామీ' ఆమెగారు ఈ మధ్య సరిగ్గా భోజనం చేయడం లేదు' నిద్ర కూడా పోవడం లేదు తెలుసా'

ఒంట్లో బాగాలేదేమో' కాస్త కనుక్కో పోయావా?

ఒంట్లో కాదు' మనసులో

అంటే'

ఆవిడ బాధంతా మావగారి కోసం నవ్వుతూ అంది'

రాజారావు విసుక్కున్నాడు' చాల్లే' పెద్ద వాళ్ళ గురించి ఆ వేళాకోళం ఏమిటి?

సీత సీరియస్ అయిపోతూ నిజమే చెప్తున్నానండీ' ఆవిడ రోజూ పోస్టుమేన్ కోసం ఎదురు చూస్తున్నారు

అన్నయ్య ఉత్తరం రాయలేదని చూస్తోందేమో'

కాదు మావగారి వుత్తరం కోసం అంటూ సాయంత్రం ఆవిడకూ తనకూ జరిగిన సంభాషణని వివరించింది'

రాజారావు విస్తుపోయాడు'

నిజమేనా నువ్వు చెప్పేది?

సీత నొచ్చుకుంటూ ఇందులో అబద్ధం చెప్పాల్సిందేముంది? నా పిల్లల తోడు నిజమే అంది'

రాజారావు ఆలోచనలో మునిగిపోయాడు' సీత చెప్పిన విషయాలు అతనికి చాలా కొత్తగ వున్నాయి' ఎలా నమ్మాలో తెలీడం లేదు'

ఆవిడ మావగారిని విడిచి వుండలేకపోతున్నారు' ఆమెని కూడా హైద్రాబాద్ పంపకూడదూ అంది'

సీతా' నీకు తెలీదు' నేనూ అన్నయ్య చాలా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నాం'

ఏం ఆలోచించారు'

చెప్తాను'

రాజారావు చెప్పసాగాడు'

* * *

సీతా' నాన్నగారు ఒక ప్రైవేటు కంపెనీలో సూపర్నెంటుగా చేసేవారు' కొద్ది పొలం స్వంత ఇల్లు వుండటంతో సంసారం ఏ కొరతా లేకుండా సజావుగా సాగిపోయేది'

మేం ముగ్గురం' నాకొక అన్నయ్య ఒక చెల్లెలు' మాకు ఇంట్లో ఏ లోటూ వుండేది కాదు' కానీ ఇంటి వాతావరణమే బాగుండేది కాదు' నాన్నగారు అమ్మ

ప్రతి చిన్న విషయానికీ వాదించుకునేవారు' ఒక్క క్షణం వారికి పడేది కాదు' సాధింపులు ఘర్షణ మేం పెద్ద వాళ్లమవుతున్న కొద్దీ విభేదాలు ఇంకా ఎక్కువయ్యాయి

వాళ్ళు అన్నేళ్ళు ఒకే గూటి క్రింద కలిసి ఎలా కాపురం చేశారా అన్పించేది మాకు'

రోజూ ఇంట్లో వండాల్సిన కూర దగ్గర నుండి మా చదువుల వరకూ అన్నిటిలోనూ ఘర్షణలే' వాదోపవాదాలే' వుదాహరణకు నీకో సంఘటన గుర్తు చెప్తా' మా ఇంట్లో నిమ్మ చెట్టు వుండేది' కొంత కాలం బాగా కాయలు కాసింది' ఆ తర్వాత ఎందుకనో ఎండిపోయింది' ఒక రోజు నాన్నగారు ఆ మొక్కను కొట్టేయడానికి నిర్ణయించి పనివాళ్లను పిలిచారు' అది చూసి అమ్మ వెంటనే కొట్టడానికి వీల్లేదని చెప్పింది ఎండిపోయింది కదా ఇంకెందుకు దిష్టి బొమ్మలా అంటారు నాన్నగారు ఎండిన మొక్కయినా మళ్లా చిగురిస్తుంద ని అమ్మ వాదన

ఇలా ఇద్దరూ గంటసేపు వాదించుకున్నారు' చివరకు చెట్టు కొమ లు నరికి మొదలు వుంచారు దొడ్లో ఇప్పటికీ వుంది నువ్వు చూసే వుంటావు అది ఇప్పటికీ చిగర్చలేదు

ఇలాటివి రోజు మొత్తంలో ఎన్నో' ఒకళ్లకు వ్యతిరేకంగా చేస్తే మరొకరికి కోపం వచ్చేది'

నాన్నగారు టీ పెట్టమని అడిగితే అమ్మ కాఫీ ఇచ్చేది' నాన్నగారు గ్లాసు నేలకేసి కొట్టి వెళ్లిపోయే వారు' ఆ తర్వాత పెద్ద గొడవ జరిగేది

అమ్మ కూరలు తెమ్మని చెప్తే నాన్నగారు సంచీనే మర్చిపోయి వచ్చేవారు

ఇటువంటి ఇంటి వాతావరణం మాకు చాలా విసుగు కల్గిస్తుండేది' ఇంట్లోకంటే స్నేహితుల ఇళ్లల్లో గడిపేవాళ్లం'

సంవత్సరాలు దొర్లిపోయాయి' మేం పెరిగి పెద్దవాళ్లమయ్యాం' వుద్యోగస్తులం కూడా అయినా చెల్లెలి పెళ్లయింది' మాకూ పెళ్లిళ్లయ్యాయి' నాన్నగారు ఏడాది క్రింద రిటైరయ్యారు కదా' అప్పుడే నేనూ అన్నయ్య కలిసి ఒక నిర్ణయం తీసుకున్నాం'

ఇన్నాళ్లూ అమ్మా నాన్నల జీవితం ఎంతో దుర్భరంగా గడిచింది' ఇద్దరికీ మనశ్శాంతి లేదు' ఇకనైనా వారిని మనం సుఖపెట్టాలి అన్నాను

ఎలా? అన్నాడు అన్నయ్య'

ఏవుంది' అమ్మని నా దగ్గర వుంచుకుంటాను' నాన్నగారిని నువ్వు తీసుకెళ్ళు' ఇప్పుడైనా ప్రశాంతంగా జీవిస్తారు వాళ్ళు

అన్నయ్య అంగీకరించాడు' మర్నాడే నాన్నగారిని తీసుకుని అన్నయ్య వెళ్లిపోయాడు' అమ్మ ఇక్కడ వుండిపోయింది అని చెప్పి



'సీతా ఈ జీవిత చరమ దశలోనైనా వాళ్ళు హాయిగా వుండాలని నేనూ- అన్నయ్యా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నాం'' అన్నాడు రాజారావు!

మీ అమ్మగారు ఆయన వెళ్లాక రెండు- మూడు రోజులు బాగానే వున్నారు! ఆ తర్వాత మారిపోయారు! మనసులో ఎందుకో తీవ్రంగా బాధపడుతున్నట్లు తోస్తోంది '' అంది సీత!

రాజారావు తేలిగ్గానవ్వేస్తూ- ''మరేం లేదులే! ప్రతి క్షణం మా నాన్నతో ఘర్షణ పడటం ఆవిడకు అలవాటయిపోయింది కదా! ఇప్పుడలా ఎవరూ

## ''ఈ తప్పు మీరూ చేస్తున్నారా!''

పోట్లాడే వాళ్ళు లేక ఆవిడకు దిగులుగా వుందేమో?'' అన్నాడు!

'అంతేనంటారా!''

నీకూ తెలుసుగా వాళ్ళిలా కలహించుకునే వాళ్లో! కొద్ది రోజులు పోతే అమ్మ తిరిగి మామూలు మనిషయిపోతుంది!

సరే! కానివ్వండి అదీ చూద్దాం! అని సంభాషణ ముగించింది సీత!

*

మరో వారం గడిచింది.

కామాక్షమ్మ మరింత చిక్కిపోయింది! ఒంటరితనం- దిగులు- ఇంకాస్త ఎక్కువయ్యాయి!

సీత ఆమెనే జాగ్రత్తగా గమనించసాగింది! ఒకరోజు ఉదయం సీత నిద్ర లేచేసరికి ఆమె కనబడలేదు!

రోజూ ఆవిడ అప్పటికే స్నానం ముగించి తులసికోట దగ్గర పూజ చేస్తూ వుండేవారు!

సీత ఇల్లంతా వెతికింది ఆమె జాడ లేదు! కంగారుపడుతూ భర్తను లేపింది!

సీత చెప్పిన విషయం విని ఆయన కూడా గాబరాపడిపోయాడు! షాక్‌లా తగిలిందా వార్త! కర్తవ్య విమూఢునిలా తల పట్టుకుని కుర్చీలో కూలబడ్డాడు!

''అదేమిటండీ! అలా స్థిమితంగా కూర్చున్నారు! వెళ్లి వెతకండి,'' తొందర చేసింది సీత!

''ఎక్కడని వెదికేది?''

''లేకపోతే వెళ్లి పోలీసు రిపోర్టివ్వండి. ''

వెంటనే వెళ్లడానికి తటపటాయించాడు ''ఆవిడ ఎందుకు వెళ్లిపోయిందంటే ఏం చెప్పాలి? పోలీసులతో వ్యవహారం ఒక పట్టాన తేలదు- ప్రశ్నలతో చంపుకు తింటారు అనుకుని వూరుకున్నాడు!

అతనికి తన చిన్ననాటి రోజులు గుర్తుకొస్తున్నాయి! తల్లీ- తండ్రీ పరస్పరం కలహించుకున్నా- పిల్లలంటే పంచప్రాణాలు తమని ఎంతో గారాబంగా చూసేవారు! ముఖ్యంగా అమ్మకి తనంటే ఎంతో ప్రేమ! తనొక్క క్షణం స్కూలు నుండి రావడం ఆలస్యమైతే కంగారు పడిపోయేది! ప్రేమగా గోరుముద్దలు తినిపించేది ఇంకా ఎన్నెన్నో గతంలోని తల్లితోడి అపురూపమైన అనుభవాలు ఎన్నో- ఎన్నెన్నో గుర్తుకొస్తున్నాయి! అమ్మ ఒకవేళ చనిపోలేదు కదా ఆ ఆలోచనతో- రాజారావు కళ్ల వెంట నీళ్ళు జారి షర్టు తడిసిపోసాగింది!

''నాన్నా! మామ్మ ఏదీ! వూరు వెళ్ళిపోయిందా? నన్ను కూడా వూరు పంపించవూ?'' కళ్ళు నులుముకుంటూ వచ్చాడు కొడుకు

మనవడు రోజూ నాన్నమ్మ పక్కలోనే పడుకుంటాడు! కొడుకు మాటలు విని వాడిని దగ్గరకు తీసుకున్నాడు రాజారావు!

''బాబూ! మామ్మ వూరెళ్ళిందని ఎవరు చెప్పారు?'' అనడిగాడు బుజ్జగిస్తూ!

''మరే! మామ్మ నన్ను రాత్రి లేపింది! అప్పుడు అన్నది కదా '' 'నానీ! నేను వూరు వెడుతున్నానని ఎవరితోనూ చెప్పకు తలుపేసుకో!' అని చెప్పి సంచీ తీసుకుని వూరు వెళ్లిపోయింది. నేను వస్తానని ఏడిస్తే, 'మీ నాన్న తర్వాత తీసుకొస్తాడు. అని చెప్పింది నాన్నా! మామ్మ దగ్గరకు నన్ను తీసుకెళ్ళవూ .'' నాలుగేళ్ల నానిగాడు ఒక్కొక్క మాట మెల్లగా, స్పష్టంగా చెప్పసాగాడు!


## పైవారమే ప్రారంభం!

### కొత్త శీర్షిక

# చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి వైద్య సలహాలు

చింతలూరు ఫార్మశీ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులకి ఆరోగ్య సంబంధమైన సమస్యలపై ప్రసిద్ధ ఆయుర్వేద ఔషధాల తయారీ సంస్థ చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వైద్య నిపుణులు సమాధానాలు ఇస్తారు పాఠకులు తమ ప్రశ్నలని "చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి వైద్య సలహాలు" శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520003 అనే చిరునామాకి ఈ కింద ఇచ్చిన కూపన్ జతపరిచి పంపవచ్చును ఒక కూపన్‌తో ఒక ప్రశ్నని మాత్రమే పంపాలి

కూపన్

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

చింతలూరు ఫార్మశీ

చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి వైద్య సలహాలు

ప్రశ్న

పంపినవారి పేరు

పూర్తి చిరునామా

## "నాకు నచ్చిన వ్యక్తి" వ్యాస రచన పోటీలో ప్రత్యేక బహుమతిగా హెచ్.ఎం.టి. చేతి గడియారం పొందిన వ్యాసం

# శ్రీమతి కొరజాన్ అక్వినో



'మహిళలు చేపట్టిన ఏకార్యం అయినా సాఫల్యం కాకమానదు' అన్నారు కందుకూరి శ్రీమతి కొరజాన్ అక్వినో విషయంలో ఆ మాటలు అక్షర సత్యాలనటంలో ఎంతమాత్రం సందేహం లేదు ఆమె చేపట్టిన కార్యానికి, ఆమె విజయానికి కారణమైన ప్రజాప్రభంజనం నియంతలకు నిజమైన గుణపాఠం నేర్పింది ప్రజాసామ్యం అంటే అర్థం చెప్పింది ఇరవై ఏండ్లు ఏక చక్రాదిపత్యం వహించిన నియంత ఫెర్డినాండ్ మార్కోస్‌ను వెన్నంటి తరిమింది అది ఏ ఒక్కరి విజయం కాకపోవచ్చు, కాని ఆ విజయం శ్రీమతి అక్వినో సారథ్యానిదే అని ఘంటా పదంగా చెప్పవచ్చు

శ్రీమతి అక్వినో. ఒక నియంతను ఎదుర్కొనటానికి కారణం ఉరకలు వేసే ఉద్రేకంగాని ఉడుకురక్తం గాని కానేకాదు ఆమె చేపట్టిన కార్యం అతి క్లిష్ట మైనదే అయినా ఆమెకు గల విచక్షణా జ్ఞానం సునిశిత పరిశీలనా శక్తి, పరిస్థితుల పట్ల అవగాహన దృఢంగా ఆమె ముందడుగు వేయటానికి దోహదం చేసాయి మార్కోస్ నియంతృత్వానికి బలైనది ఆమె భర్త బెనిగ్నో అక్వినో ఒక్కరేకాదు కొన్ని వందల మంది కావచ్చునన్న నిజాన్ని ఆమె గ్రహించారు గాంధేయవాది అయిన బెనిగ్నో ఒకరై 'మార్కోస్'కు ఎదురు నిలిచి , పొందిన ఫలిత మేమిటో, ఆమెమరచి పోలేదు సాంప్రదాయ బద్ధమైన, ఉత్తమ ఇల్లాలిగా, జీవితాంతం మిగిలి పోవాలనుకున్న 'అక్వినో' భర్తను కోల్పోయి, నిరాశతో దుఃఖాన్ని ఆశ్రయించలేదు ఆయన చేపట్టిన కార్యం, తాను పూర్తి చేయటమే ఇల్లాలిగా తన బాధ్యతని భావించారు సాధించారు ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పారు

శ్రీమతి కొరజాన్ అక్వినో ఫిలిప్పైన్స్ ప్రజల పూర్తి అంగీకారంతో, ఎన్నుకోబడ్డ నిజమైన ప్రజాప్రతినిధి 1986 ఫిబ్రవరి 25వ తారీఖున, ఆమె 52 ఏండ్ల వయసులో, ఆదేశాధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు ఒకప్పటి సామాన్య పౌరురాలిగా ఆమెకు ప్రజల కష్టనష్టాలన్నీ అవగతమే కనుక ఆమె ఎప్పటికీ ఆ ప్రజల ప్రియతమ నాయకురాలిగా నిలిచి పోతారు

—ఆచంట విజయలక్ష్మి

---

అది విని రాజారావు తెల్లబోయాడు!

నాన్నా! నేనూ మామ్మ దగ్గరకు వెడతా గునుస్తూ కళ్ళు నులుముకోసాగాడు!

రాజారావుకు చప్పున ఎదో స్ఫురించింది! సీతా! నా షర్టు ఎదీ! అని సీత ఇచ్చిన షర్టు గబ గబా తొడుక్కొని స్కూటర్ మీద రైలు స్టేషన్‌కి వెళ్లాడు ప్లాట్‌పారమ్ అంతా కలయచూశాడు!

ఒక చోట అతని చూపు ఆగిపోయింది! అతను వూహించినట్లుగానే జరిగింది!

శీతాకాలపు మంచు తెరలు ఇంకా పూర్తిగా విచ్చుకోకపోవడంతో అంతా మసక చీకటిగానే వుంది! ఆ మంచు తెరల మధ్య సన్నటి వెలుగుల్లో దూరంగా ఒక సిమెంటు బెంచీ మీద ఇద్దరు వ్యక్తులు దగ్గరగా కూర్చుని కన్పించారు!

రాజారావు గబ గబా వాళ్ల దగ్గరకు వెళ్లాడు!

అమ్మా! నాన్నగారూ!

వాళ్ళు తలెత్తారు! రాజారావుని చూసి నిర్విణ్ణులయ్యారు!

పదండి ఇంటికి వెడదాం! ఇద్దరినీ లేవదీశాడు!

పట్టుబడిన దొంగల్లా ఇద్దరూ అతని వెంట నడిచారు

*   *   *

రాజారావు అన్నగారికి టెలిగ్రాం ఇచ్చాడు

తండ్రి కన్పించక కంగారు పడుతున్న అన్నగారు తమ్ముడి టెలిగ్రాం చూసుకుని వూరట చెందాడు! వెంటనే బయలుదేరి వచ్చేశాడు!

కొడుకులు తమని ప్రశ్నల పరంపరతో ముంచెత్తక ముందే తండ్రి అసలు విషయం చెప్పడం మొదలెట్టాడు!

రాజా! గోపాలం! మీరు మమ్మల్ని సుఖ పెట్టాలనే వుద్దేశంతో మా ఇద్దరినీ చెరొకరూ పంచుకున్నారు! కానీ మాకు కలిసి వుండటంలోనే తృప్తి వుందిరా! గోపాలం! చూడరా మీ అమ్మ ముఖం ఇప్పుడు ఎలా వెలిగిపోతోందో! ఒరేయ్ రాజా! నువ్వు నమ్ముతావో లేదో కానీ ఇక్కడి నుండి వెళ్లినప్పటి నుండీ నా కడుపు నిండా తిండి లేదు! కంటి నిండా నిద్ర పోలేదు! ఎందుకో తెలుసా! మీ అమ్మ మీది బెంగతో! నా మాటలు మీకు చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి కదూ! ఎప్పుడూ పోట్లాడుకునే వాళ్లకు ఒకళ్లపై ఒకరికి ఇంత ప్రేమ వుందా! అని విస్తు పోతున్నారా! ఒరేయ్! మీకు మా గురించి తెలీదు! మా పోట్లాటల వెనుక అనురాగం వుంది! మా తగవుల మధ్య తరిగిపోని ఆప్యాయత వుంది! మేం ప్రతి విషయానికీ ఘర్షణ పడుతున్నట్లు బయటి వాళ్లకు కనిపిస్తుంది కానీ మేం పరస్పరం మా వ్యక్తిత్వాలకిచ్చుకునే గౌరవం అర్థం కాదు! మేం కీచులాడుకున్నట్లే మీకనిపిస్తుంది కానీ- మా అభిప్రాయలకిచ్చుకునే విలువ మీకు తెలీదు అవునా ఆయనలో ఆవేశం పొంగి పొరల సాగింది! ఆయాసంతో క్షణంసేపు ఆగారు!

శ్రోతలకెవ్వరికీ మాటామంతీ లేదు! అద్భుత దృశ్యాన్ని చూస్తున్న అనుభూతికి తల మున్కలవుతున్నారు!

ఇంకో విషయంరా పిల్లలూ! భార్యా భర్తలు ఈ వయసులోనే ఒకరికొకరు సన్నిహితంగా మెలగాలని కోరుకుంటారు! మమ్మల్ని విడదీసి పాపం మూట కట్టుకోకండిరా! అంటూ నవ్వాడాయన!

క్షణం ఆగి మళ్లా ఆయనే అన్నాడు!

నేనే మీ అమ్మకు వుత్తరం రాశాను! మనిద్దరం కాశీకి వెళ్లిపోయి హాయిగా వుందాం! మన పిల్లలు మనల్ని అర్థం చేసుకోక దారుణంగా విడదీశారు! అందుకే వాళ్లకీ విషయం చెప్పొద్దు! నేను ముందుగా బయలుదేరి మన వూరి స్టేషన్‌కొస్తాను! నువ్వు కూడా వచ్చెయ్! ఇద్దరం రైలెక్కి వెళ్లిపోదాం అని వుత్తరం రాస్తే ఆ ప్రకారం మీ అమ్మ స్టేషన్‌కి వచ్చింది ఎం చెయ్యమంటార్రా! మా కంతకన్నా దారి కనబడలేదు

రాజారావు గోపాలం ఎం మాట్లాడలేకపోయారు! తల్లి దండ్రుల్ని తప్పుగా అర్థం చేసుకున్నామే అని కించపడసాగారు

ఒరేయ్! మీరే కాదు! తల్లిదండ్రుల్ని తప్పుగా అర్థం చేసుకునిగానీ ఇంకా ఇతరమైన కారణాల వల్లగానీ వారిని చెరో దిక్కుకీ విడదీసి వుంచిన వారు ఘోరమైన నేరం చేస్తున్నారని చెప్పొచ్చు! మీరు చేసిన తప్పు ఇంకెవ్వరూ చేయకూడదు! ఈవయసులో మమ్మల్ని సరిగ్గా అర్థం చేసుకొని ఆదరిస్తేనే మా చరమదశ సుఖంగా గడిచి పోతుందిరా!

ఆయన కళ్ళు క్షణ కాలం ఎంత కాంతితో మెరిశాయి కొడుకులిద్దరూ తల్లిదండ్రుల ముఖాలు చూడలేక సిగ్గుతో తలొంచుకున్నారు!

కామాక్షమ్మ మాత్రం భర్త వేపు ఓరగా చూస్తూ చిరు నవ్వులు చిందిస్తోంది! □